TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

సంపుటి : 3 సంచిక : 161 | శుక్రవారం 05-06-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-

## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...












TGTEL/25/A0827

# ప్రజా దివాన్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 161 | శుక్రవారం 05-06-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-

## కొడంగల్ ఎత్తిపోతల ద్వారా లక్ష

# ఎకరాలకు సాగునీరు

### ప్రాజెక్టు పనుల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ పరిశీలన



**త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**

మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. బీమా కృష్ణా నదులపై నిర్మించనున్న ప్రాజెక్టు పనుల పురోగతిపై గురువారం ముఖ్యమంత్రి బెంగుళూరు నుంచి నేరుగా మక్తల్ చేరుకోగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరిలకు జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇరిగేషన్ ప్రాజెక్టులపై ఫోటో గ్యాలరీని ముఖ్యమంత్రి వీక్షించారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భీమా కృష్ణా నదులపై ప్రతిపాద బ్యారేజీ పనులు పురోగతికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ ప్లాన్ మ్యాప్స్ ద్వారా ముఖ్యమంత్రికి వివరించిన ఇరిగేషన్ అధికారులు. ÷ాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మక్తల్ మండలం కాట్రేవు పల్లి గ్రామ సమీపంలో కొనసాగుతున్న మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల ప్యాకేజ్ -1 పనులను గురువారం పరిశీలించారు.. పేజి 2లో ▶

## రూ.2 లక్షల విలువైన పరుపులు పర్చి..



దిల్లీలోని ఓ హోటల్‌లో జరిగిన అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనలో విదేశీయులు సహా 21 మంది మృతి చెందారు. ఆ సమయంలో సమీపంలోనే ఉన్న పరుపుల దుకాణం యజమాని రియాజుద్దీన్ మన్సూరి, అతని కుమారుడు అర్మాన్ సకాలంలో స్పందించకపోయి ఉంటే పరిస్థితి మరింత దిగజారేదే! క్లిష్ట సమయంలో వారు మానవత్వం చాటుకున్నారు. తమ దుకాణంలోని రూ.2 లక్షలకుపైగా విలువైన కొత్త పరుపులను, దుప్పట్లను.. ఘటనాస్థలం వద్ద నేలపై పర్చారు. అక్కడున్నవారూ తలో చేయి వేశారు. దీంతో భవనంలో చిక్కుకున్న అనేక మంది సురక్షితంగా బయటకు దూకగలిగారు. "ప్రమాదం గురించి తెలిసిన వెంటనే.. ఘటనాస్థలానికి చేరుకున్నాను. అప్పటికే కింది అంతస్తు మొత్తం మంటల్లో చిక్కుకుంది. పైఅంతస్తుల్లో చిక్కుకున్నవారు.. తాము కిందకు దూకాలా? అని అరుస్తూ ఉన్నారు. దీంతో వెంటనే దుకాణం నుంచి 20-22 పరుపులు, దుప్పట్లు తీసుకొచ్చి భవనం బయట నేలపై పర్చాం" అని 'పీటీఐ'కి అర్మాన్ తెలిపారు.

## పలు కీలక నిర్ణయాలకు ఏపీ మంత్రివర్గం ఆమోదం



మిగతాది 2లో

## పవన్‌ను అభినందించిన సీఎం చంద్రబాబు



అమరావతి: పంచాయతీరాజ్ శాఖకు వివిధ విభాగాల్లో వచ్చిన కేంద్ర అవార్డులను ఏపీ మంత్రి వర్గ సమావేశంలో అధికారులు ప్రదర్శించారు. పంచాయతీరాజ్ శాఖకు అవార్డులు రావడంపై ఆ శాఖ అధికారులను, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను సీఎం చంద్రబాబు అభినందించారు. అన్ని శాఖలు అత్యుత్తమ పనితీరు కనబరిచేందుకు ఈ అవార్డులను స్ఫూర్తిగా తీసుకోవాలని చంద్రబాబు సూచించారు.

# దేశానికి యువతే ప్రాణం

### యువతను తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటా

- యువతే తన రాజకీయ ప్రయాణానికి ప్రధాన బలం అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.
- జనసేన కార్యకర్తలు ఇప్పుడు సంస్థాగత బాధ్యతలు చేపట్టగల అనుభవం, పరిణితి సంపాదించారని అన్నారు.
- జెన్‌జెడ్ తరం వంశపారంపర్య/కుల రాజకీయాల కంటే జవాబుదారీతనం గల, బలమైన భారత్‌ను నిర్మించే నాయకత్వాన్ని కోరుకుంటోందని చెప్పారు.



తన రాజకీయ ప్రయాణంలో యువత పాత్రను ప్రత్యేకంగా స్మరించుకుంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్.. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. 2008లో ప్రజారాజ్యం పార్టీ(పీఆర్‌పీ) యువజన విభాగం 'యువరాజ్యం' కోసం పటిష్ఠమైన యువజన విభాగం నిర్మించాలని ప్రణాళిక చేశానని తెలిపారు. జనసేన పార్టీని స్థాపించి 12 ఏళ్లలో ఎన్నో కష్టాలు, పోరాటాలను అధిగమించిన తర్వాత.. పార్టీ కార్యకర్తలు ఇప్పుడు అనుభవం, పరిణితితో నిండి, సంస్థాగత బాధ్యతలు చేపట్టడానికి, రాజకీయాలు నిర్వహించడానికి, ప్రజా సమస్యలు పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ యువరాజ్యం యువజన విభాగానికి పవన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

మిగతాది 2లో

## మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు

### నేటి నుంచే అమల్లోకి పెంచిన రేట్లు

**రూ.1200 నుంచి రూ.1400 కోట్ల మేర ఆదాయం**

**సబ్ రిజిస్ట్రార్ల అధికారాలకు కత్తెర**

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు శుక్రవారం నుంచి పెరుగుతాయని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. భూముల ధరలు ఏరియాను బట్టి 50 నుంచి100 శాతం పెరుగుతాయని తెలిపారు. ప్రైమ్ ఏరియాలో 100 శాతం పెరుగుతాయన్నారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విలేకర్లతో మాట్లాడారు. భూముల వ్యాల్యూ పెరగటంతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1200 నుంచి రూ.1400 కోట్ల మేర ఆదాయం వస్తుందని చెప్పారు. హయ్యర్ సైడ్ ఏరియాలు శేరిలింగంపల్లి, రాజేందర్ నగర్, ఖాజాగూడ తదితర ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగవన్నారు. ఆయా ప్రాంతాల్లో ఛార్జీలు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని తెలిపారు. ఇక నుంచి సబ్ రిజిస్ట్రార్లకు ఫుల్ పవర్స్ కట్ చేశామని.. వారికి మినిమమ్ పవర్స్ మాత్రమే ఉంటాయని మంత్రి పొంగులేటి వివరించారు. భూ సేకరణ సమయంలో ప్రభుత్వానికి కొంత నష్టం జరిగిందన్నారు. కానీ రైతులకు మాత్రం లాభం జరుగుతుందన్నారు. ఇన్నర్ సైడ్ ఎకరం కనీసం రూ.15 లక్షలు ఉందని చెప్పారు. పేజి 2లో ▶




## హైదరాబాద్‌లో బైక్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు.. బీటెక్ విద్యార్థి మృతి




హైదరాబాద్: బైక్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో బీటెక్ విద్యార్థి మృతిచెందాడు. సికింద్రాబాద్‌లోని జలమండలి కార్యాలయం వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. మృతుడిని గురునానక్ కళాశాలకు చెందిన విశాల్ మదన్‌గా గుర్తించారు. బైక్‌పై జూబ్లీ బస్‌స్టేషన్ నుంచి ఉప్పల్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.



2లో

## చార్మినార్ వద్ద ఇరానీ చాయ్ తాగిన కేటీఆర్

'ఇరానీ చాయ్, ఉస్మానియా బిస్కెట్ - కాంబినేషన్ సూపర్?'

## తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తాం

**ఉద్యమకారుల సంఘాలను కలిసి వివరాలు సేకరిస్తాం**

**అఖిలపక్ష భేటీలో కమిటీ ఛైర్మన్ కేశవరావు**




తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ప్రత్యక్షంగా.. పరోక్షంగా పాల్గొన్న ఉద్యమకారులందరికి న్యాయం చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని కె. కేశవరావు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం కె. కేశవరావు అధ్యక్షతన ఏర్పాటైన కమిటీతో గురువారం హైదరాబాద్ సచివాలయంలో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం కేకే మాట్లాడుతూ.. విద్యార్థులు, ఉద్యమకారుల సంఘాలను మళ్లీ కలుస్తామని అన్నారు. అందుకోసం ఉద్యమకారులందరినీ పిలిచి మాట్లాడతామని పేర్కొన్నారు. ఉద్యమకారులకు న్యాయం చేయాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. పేజి 2లో ▶

## అవయవ మార్పిడి చట్టానికి ఆమోదం

- వివిధ రాష్ట్రాల్లో ఉన్నట్లుగానే అమలు
- బీచ్ షాక్స్ పాలసీకు కేబినెట్ ఆమోదం
- భీమిలీ తదితర బీచ్‌లలో పైలట్ ప్రాజెక్టుగా అమలు
- క్వాంటమ్ వ్యాలీ భూములకు స్టాంపు డ్యూటీ మినహాయింపు
- ఏవియేషన్ పాలసీ-2026కు కేబినెట్ ఆమోదం
- కృష్ణా నది తీరంలో 'అమరావతి ఐ' ప్రాజెక్టు
- ఉద్యోగుల పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పెంపు
- ఎపి కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి



# సంపాదకీయం

## నైరాశ్య యువత నవీన తిరుగుబాటు

‘మాట మాటకు మందు దూరంలా/ మేం సాగుతాం/ మేం రేగుతాం’.. అంటూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ/ బొద్దింకల జనతా పార్టీ) ‘ఝంఝూనిల షడ్జధ్వానం’ చేసింది. సీజేపీ ఒక డిజిటల్ దృగ్విషయం. నిరుద్యోగ యువతను ‘పరాన్న జీవులు’, ‘బొద్దింకలు’తో పోలుస్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ప్రజ్వరిల్లిన ఆన్‌లైన్ ధిక్కారమది. కనుకనే అపూర్వ సంచలనం సృష్టించింది. అయితే ఆ సంచలనానికి ప్రతిస్పందనలు చాలావరకు స్పష్టంగా కనిపిస్తున్న ఒక సామాన్య సత్యాన్ని గమనించనే లేదు! సీజేపీ ఒక సంప్రదాయ రాజకీయ పార్టీ కాదు. అది ప్రజానీకం కంటే ఎక్కువా కాదు, తక్కువా కాదు. అది ఒక సమాజమూ కాదు. ఒక గుంపు కూడా కాదు, అదొక భావోద్వేగాల సముదాయం. ఒక ఉద్యమ స్థాయికి చాలా చాలా దూరంగా ఉన్నది. అది కేవలం ఒక ప్రభంజన సందర్భం. ఎటువంటి ప్రభంజనమది? ‘ఒక్క క్షణంలో/ మనస్సులో స్మృతి/ తటిన్మణి’పించిన ప్రభంజనమది. ‘మతి వికాసిస్తుంది’ సందేహం లేదు. అధికార నియంతృత్వ దాడి నుంచి మన ప్రజాస్వామిక గణతంత్రాన్ని కాపాడుకోవాల్సిన కర్తవ్యాన్ని నిర్దేశించడమే కాకుండా అందుకు అవసరమైన సంకల్పశక్తిని సమకూర్చిన ప్రభంజన క్షణమది. అందుకే అది ముఖ్యమైనది. ఎట్టి పరిస్థితులలోనూ కొట్టివేయకూడనిది. అలా చేయడమంటే దేశ రాజకీయ వాస్తవాలను విస్మరించడమే అవుతుంది. ఆ ప్రభంజనం ఒక అల కాదు, ఒక రాజకీయ అంతర్వాహిని, ఆగ్రహ రాజకీయ అంతర్వాహిని (అల అనేది పెద్ద శబ్దంతో, కంటికి కనిపించేదిగా, తాత్కాలికమైనదిగా ఉంటుంది. అది త్వరగా విరుచుకుపడి, అంతరిస్తుంది. అలకు భిన్నంగా అంతర్వాహిని అనేది ఉపరితలం కింద నుంచి ప్రభావం చూపే శక్తిమంతమైన, నిశ్శబ్దమైన, స్థిరమైన కదలిక). ప్రాకృతిక ప్రభంజనాలనే కాదు, రాజకీయ, సామాజిక ప్రభంజనాలనూ పట్టుకోవడమనేది అసాధ్యం. సీజేపీ అనే ప్రభంజనాన్ని నియంత్రించాలనేది ఒక మూర్ఖపు ఆలోచన. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే ఆ ప్రభంజనం దేశ రాజకీయ వాతావరణంలో, పాలనా వ్యవస్థలో ఒక మౌలిక మార్పును ఆశించింది. అటువంటి మార్పును అడ్డుకోవడానికి మొండిగా ప్రయత్నించడం వివేకవంతం కానేకాదు.

భారీ మెజారిటీతో అధికారానికి వచ్చిన ప్రభుత్వాలు తమ పదవీ మధ్యకాలంలో సంక్షోభాల పాలవడం ఒక సాధారణ రాజకీయ పరిణామం. ఊహించని రీతిలో నిరసనోద్యమాలు ప్రజ్వరిల్లి అధికారపు చీకటి కోణాన్ని బహిర్గతం చేస్తాయి. 1973--74లో గుజరాత్, బిహార్ ఉద్యమాలు, 1983లో అసోం ఉద్యమం, 2012లో అన్నాహజారే ఉద్యమం, 2021లో కిసాన్ మోర్చా ఉద్యమం మొదలైనవన్నీ అజేయంగా కన్పించిన ప్రభుత్వాలను సవాల్ చేశాయి.. మార్పును సాధించాయి. ప్రతిపక్షాలు నిస్తేజం కావడంతో విద్యార్థులు, యువజనుల చొరవతో ఆ ఉద్యమాలు నిర్వహించి మార్పులు సాధించారు. ఆశయం దృష్ట్యా కాక్రోచ్ జనతా పార్టీ సంచలనం కూడా తొలి పరిశీలనలో అదే రీతి ఉద్యమంగా కన్పిస్తోంది.

ఈ ‘బొద్దింకల’ ఉద్యమం అపూర్వ ప్రజా చైతన్యాన్ని సృష్టించడంలో చారిత్రకంగా ఇతర సమాంతర ఉద్యమాల కంటే మరింత ప్రభావశీలమైనది. అయితే ఆచరణీయమైన రాజకీయ ప్రత్యామ్నాయాన్ని ప్రభవింపజేసేందుకు అవసరమైన శక్తిసామర్థ్యాలు దానికి కొరవడ్డాయి. ఎందుకని? ఈ డిజిటల్ ప్రతిఘటనలో పాల్గొన్నవారు చాలావరకు నిజ జీవిత రాజకీయ కార్యాచరణలో పాల్గొనడానికి సంసిద్ధంగా ఉన్న కార్యకర్తలు కారు.

కాక్రోచ్ జనతా పార్టీ ప్రారంభదశలో ఉన్నది. ప్రభావవంతమైన రాజకీయ ప్రత్యామ్నాయాన్ని సృష్టించగల స్థితికి చాలా దూరంలో ఉన్నది. దానికొక సంస్థాపకుడు ఉన్నాడు. అయితే ఆ వ్యవస్థాపకుడు విధిగా ఒక ఆవశ్యక నాయకుడు కాదు. సీజేపీ అనుయాయుల్లో అత్యధికులు కేవలం ప్రేక్షకులు మాత్రమే. ఆందోళనల్లో అనుభవం లేనివారు. కేవలం ఉత్సాహం ఉంటే సరిపోతుందా? నిజ జీవితంలో రాజకీయ కార్యాచరణ కష్టనష్టాలను భరించి లక్ష్యసాధనకు కడదాకా సాగేందుకు సంకల్పించుకునేవారు ఎంతమంది ఉంటారు? పైగా వారు ఒక అనిర్దిష్ట విరోధికి వ్యతిరేకంగా పరస్పర విరుద్ధమైన ఫిర్యాదులు చేస్తున్నారు. ఉమ్మడిగా ఎదుర్కొంటున్న సమస్యలపై విభిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే అవన్నీ ప్రజాస్వామ్య డిమాండ్లు, సందేహం లేదు. పాలకులు వాటిని విస్మరించినప్పుడు (ఇదే జరిగి తీరుతుంది) ఆందోళనకారులు తమ ఉమ్మడి శత్రువును గుర్తిస్తారు. వారి ఫిర్యాదులు ప్రజా డిమాండ్లుగా పరిణమిస్తాయి. సీజేపీ వంటి ప్రతి ప్రజా నిరసనోద్యమపు విశిష్ట లక్షణమది. ఆ ప్రత్యేకతే శక్తిమంతమైన, కార్యసాధక ఉద్యమాల నిర్మాణానికి అవసరమైన ప్రాతిపదికలను నిర్మిస్తుందని అర్జెంటీనా రాజకీయ తత్వవేత్త ఎర్నెస్టో లాక్లా (1935--2014) అన్నారు.

నిరంకుశాధికార తత్వం అంతకంతకూ పెరిగిపోతున్న నేపథ్యంలో దానిని ఎదుర్కొనేందుకు ‘సందిగ్ధ చర్య’ (డైలమా యాక్షన్) మార్గాన్ని ఎంచుకోవడం సీజేపీకి మరింత విశిష్టతను సమకూర్చింది. నియంతృత్వ పాలకులను అహింసాత్మకంగా ప్రతిఘటించడంలో హాస్యం, ముందుగా ఊహించవీలులేని పద్ధతిని అనుసరించడం చాలా కీలకమని సెర్బియన్ మేధావి, క్రియాశీలి పోపోవిక్ వాదిస్తారు. సోఫియా ఎ.మెక్ క్లెనెన్‌తో కలిసి ఆమె రాసిన ‘ప్రాంక్‌స్టర్స్ వర్సెస్ ఆటోక్రాట్స్’ అనే పుస్తకం నిరంకుశ ప్రభుత్వాలను ప్రతిఘటించేందుకు ప్రజా నిరసనోద్యమాలు హాస్యాన్ని, సందిగ్ధ చర్యలను ఉపయోగించుకున్న తీరుతెన్నులను విపులంగా వివరించారు. అటువంటి నిరసనోద్యమాలు నిరంకుశ పాలకులను సందిగ్ధంలో పడవేస్తాయి. ఎదుర్కోలేని సంకటాలను కలిగిస్తాయి. ఉద్యమకారుల సందిగ్ధ చర్యలను అనుమతిస్తే పాలకులు బలహీనులుగా కనిపిస్తారు. వాటిని అణచివేసిన పక్షంలో ప్రజల దృష్టిలో క్రూర, అసంబద్ధ పాలకులుగా నిలుస్తారు. సంప్రదాయ ప్రతిపక్షాలు విఫలమైన చోట ఈ వినూత్న నిరసనలు ప్రభావశీలంగా సఫలమవడం కద్దు.

# అవయవ మార్పిడి చట్టానికి ఆమోదం

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్న ఈ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. ఆ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్స్ అండ్ టిష్యూస్ చట్టం అమలుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. 2011 కేంద్ర చట్టాన్ని ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసేందుకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. అవయవ మార్పిడి పక్రియలో పారదర్శకత, వైద్య సదుపాయాల మెరుగుదల లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో ఇప్పటికే అమలులో ఉన్న విధానాన్ని అమలు చేయనున్నట్లు మంత్రి చెప్పారు. సుప్రీం కోర్టు సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. బీచ్ షాక్స్ పాలసీకు కేబినెట్ ఆమోదం తెలిపింది. భీమిలి, విశాఖపట్నం, శ్రీకాకుళం, చీరాల బీచ్‌లలో పైలట్ ప్రాజెక్టుగా ఈ పాలసీ అమలు చేయనున్నారు. గోవా, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల అనుభవాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో అమలు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మాత్రమే బీచ్ షాక్స్‌లు తెరిచి ఉంచడానికి అనుమతి ఇవ్వనున్నారు. పరిమిత రకాల మద్యం విక్రయాలకు మాత్రమే అనుమతి ఉండనుంది. పైలట్ ప్రాజెక్టు విజయవంతమైతే తదుపరి విస్తరించే అవకాశం ఉంది. రాజధాని అమరావతి అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఏవియేషన్, ఉపాధి, మత్స్యరంగం, పోలవరం, పారిశ్రామిక పార్కులు, పోర్టులు, పర్యాటకం వంటి వివిధ రంగాల్లోని ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతి క్వాంటమ్ వ్యాలీకి కేటాయించిన భూమి రిజిస్ట్రేషన్‌పై స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపును ఆమోదించింది. రాష్ట్రంలో రిజర్వాయర్ల కేజ్ కల్చర్ పాలసీ-2025 ముసాయిదాకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. మద్దువలస, యేలేరు రిజర్వాయర్లలో ఫిషిన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు కేజ్ కల్చర్ యూనిట్ల ఏర్పాటుకు అనుమతి ఇచ్చింది. ఆంధప్రదేశ్ ఏవియేషన్ పాలసీ-2026కు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే అగ్రిగోల్డ్ తదితర డిపాజిటర్ల కేసుల పరిష్కారం కోసం 21 పోస్టుల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. చిత్తూరు జిల్లాలో వ్యవసాయ శాఖ భూమిపై సోలార్ విద్యుత్ ఎ÷-లాంట్ ఏర్పాటుకు 30 ఏళ్ల లీజు ఇవ్వడానికి అనుమతి ఇస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు రూ.300 కోట్ల రుణం పొందేందుకు ప్రభుత్వ హామీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. కృష్ణా నది తీరంలో ’అమరావతి ఐ’ ప్రాజెక్టు టెండర్లకు కేబినెట్ అనుమతి ఇచ్చింది. రాజధాని అమరావతిలో పలు నిర్మాణాలు, మౌలిక సదుపాయాల కల్పనకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. పోలవరం సహా వివిధ ప్రాజెక్టుల పనులకు పరిపాలనా అనుమతులు ఇచ్చింది. ప్రభుత్వ రంగ సంస్థలు, సొసైటీలు, కార్పొరేషన్లు, గురుకులాల్లో పని చేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచాలనే ప్రతిపాదనపై కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సీపీఎస్ అమల్లోకి రాకముందు ఇచ్చిన నోటిఫికేషన్లలో ఎంపికై.. వివిధ కారణాలతో సీపీఎస్ అమలు తర్వాత ఉద్యోగాల్లో చేరిన వారికి పాత పింఛను వ్యవస్థ అమలు చేయాలనే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. నెగోషియేటెడ్ సెటిల్‌మెంట్ పాలసీలో సవరణలకు కేబినెట్ ఆమోదించింది. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవికా మిషన్ ను జులై 1 నుంచి గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేసే ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది.

# మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు

మొదటిపేజీ తరువాయి

లోయర్ సైడ్ ఏమైనా పొరపాటు జరిగితే మార్పులు చేర్పులు ఉంటాయని చెప్పారు. హయ్యర్ సైడ్ మాత్రం మార్పులు ఉండవన్నారు. సమస్యలు ఉంటే.. హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్ ఏర్పాటు చేస్తామని పబ్లిక్‌కు ఆయన సూచించారు. త్వరలో తహసీల్దార్ల బదిలీలు ఉంటాయని చెప్పారు. ఫ్యూచర్ సిటీని రద్దు చేసి అవకాశమే లేదని స్పష్టం చేశారు. రెవెన్యూ విషయంలో.. తెలంగాణను మిగతా రాష్ట్రాలు మోడల్‌గా తీసుకుంటున్నాయని గుర్తు చేశారు. ఏడాదిన్నరలో 90 శాతం గ్రామాల సర్వే పూర్తవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రెవెన్యూలో అవినీతి లేకుండా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఆ క్రమంలోనే అవినీతి నిరోధక శాఖ ట్రాప్‌లు అధికంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు.

÷ూను వచ్చాక ఏసీబీ ట్రాప్ అయిన్న ÷ల్స్ అన్ని క్లియర్ చేశానని తెలిపారు. గత ప్రభుత్వంలో మూడేళు రెవెన్యూ ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. కానీ తాను వచ్చిన మూడు నెలల్లోనే 3,500 రెవెన్యూ ఫైల్స్ క్లియర్ చేశానని వివరించారు. అసెంబ్లీలో పెండింగ్‌లో ఉన్న 10 ఏళ్ల ఫైల్స్ ఆరు నెలల్లోనే క్లియర్ చేసినట్లు చెప్పారు. తనకు ఏ శాఖ కేటాయించినా.. కళ్లు మూసుకొని పని చేస్తానని పేర్కొన్నారు.

÷-రజలకు, ప్రభుత్వానికి మంచి జరిగే ఏ పని చేయడానికైనా తాను భయపడనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుండబద్దలు కొట్టారు. ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇండ్లకు రూ. 7 వేల కోట్లు చెల్లించామని చెప్పారు. రాష్ట్రంలో పాడి ప్రొక్యూర్‌మెంట్ 90 శాతం పూర్తయిందన్నారు. అసైన్డ్ భూములకు పాలసీ తీసుక వస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అసైన్డ్ భూములకు రిజిస్ట్రేషన్లు జరిగినవని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం వాటిని నిషేధిత జాబితా లో చేర్చిందని మంత్రి పొంగులేటి వివరించారు.

# తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తాం

మొదటిపేజీ తరువాయి

ఉద్యమకారుల సంక్షేమం కోసం కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని వివరించారు. ఈ అఖిల పక్షం సమావేశంలో అన్ని పార్టీల నేతలు పాల్గొన్నారని చెప్పారు. విద్యార్థులతో, ఉద్యమకారుల సంఘాలతో అనుబంధం ఉన్న వారిని మళ్లీ కలుస్తామని కె.కేశవరావు తెలిపారు. ఉద్యమకారులందరిని పిలిచి మాట్లాడుతామన్నారు. తెలంగాణ తొలి దశతోపాటు మలి దశ ఉద్యమకారులందరికీ న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని పేర్కొన్నారు. ఉద్యమకారులకు న్యాయం చేసేందుకు రాజకీయాలకు అతీతంగా సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఉద్యమకారులందరితోనూ మాట్లాడతామన్నారు. నష్టపోయిన అందరికీ న్యాయం చేస్తామని చెప్పారు. ఈ ప్రజా పాలన ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడానికి ఏర్పాటు చేసిన కమిటీ.. అఖిలపక్ష పార్టీల నుంచి ఇద్దరి చొప్పున పిలిచామని పేర్కొన్నారు. పార్టీలు మాత్రమే కాకుండా ఉద్యోగ, విద్యార్థి, జర్నలిస్ట్, న్యాయవాదులు అందరినీ పిలిచి మాట్లాడతామని వివరించారు. కవులు, కళాకారులు తెలంగాణ సాధన కోసం పని చేసిన అందరిని గుర్తిస్తామన్నారు. ఈ పక్రియ అమరవీరుల ద్వీపంలో ప్రారంభమవుతుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు గౌరవం ఇవ్వాలని, వారిని గుర్తించాలని, అలాగే అందరి నుంచి సూచనలు స్వీకరించాలని నిర్ణయించామన్నారు. రాజకీయాలకు అతీతంగా సలహాలు, సూచనలు స్వీకరిస్తామని.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో విజ్ఞప్తులు స్వీకరిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.

ఉద్యమ సమయంలో తన జీవితంలో యవ్వనం పోయిందని.. మమ్మల్ని ఆదుకోవాలని ఉద్యమకారులు కోరుతున్నారని ఎమ్మెల్సీ కోదండరాం తెలిపారు. అందుకోసం ఉద్యమకారుల జేఏసీలు ఉన్నాయని.. వారిందరినీ కలుస్తామన్నారు. అలాగే అన్ని యూనివర్సిటీల జేఏసీలు ఉన్నాయని.. వారితో కూడా సమావేశమవుతామని ఎమ్మెల్సీ కోదండరాం స్పష్టం చేశారు. ప్రజా సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి జేఏసీ, యూనివర్సిటీ జేఏసీలను సంప్రదిస్తామని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ వెల్లడించారు. అందరి సలహాలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన అని చెప్పారు. స్టేక్ హోల్డర్స్‌ను పిలిచి మాట్లాడతామన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకొని ఉద్యమకారులను గుర్తిస్తామని పేర్కొన్నారు.

# కొడంగల్ ఎత్తిపోతల ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు

మొదటిపేజీ తరువాయి

ప్యాకేజ్ -1 లో భాగంగా జరుగుతున్న పంప్ హౌస్ పనులు ఎంత శాతం పూర్తయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాంక్రీటు పనులను ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కర్ణాటక రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి బోసు రాజు, జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, డాక్టర్ వాకిటి శ్రీహరి, కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక, ఇరిగేషన్ కార్యదర్శి శ్రీదర్, చీఫ్ ఇంజనీరు. ఏ సత్య నారాయణ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ హెచ్.టి శ్రీధర్, ఉన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు సైకిల్ వినియోగం

జూన్ 5వ తేదీ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు సైకిల్ వినియోగించాలని సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం విశాఖపట్నంలో జరిగే ఒక కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. ఆ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు సైకిల్‌పై వెళ్లనున్నారు. పర్యావరణ హితమైన సైకిల్ వాడకాన్ని ప్రోత్సహించేందుకు సీఎం చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రజలు, పార్టీ నేతలతోపాటు ప్రభుత్వంలో పని చేసే వారంతా శుక్రవారం సైకిల్‌పై ప్రయాణించి పర్యావరణ పరిరక్షణకు సంకల్పం తీసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.జూన్ 5వ తేదీ పర్యావరణ దినోత్సవం. ఈ సందర్భంగా గురువారం ఆయన తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఆయన ఏమన్నారంటే.. ’రేపు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అందరం కలిసి ఒక సంకల్పం చేద్దాం. భూమి మన ఇల్లు? ప్రకృతి మన జీవనాధారం. పర్యావరణాన్ని రక్షించుకోవడం మన బాధ్యత. సహజ వనరులను కాపాడుకుంటూ, గాలి, నీరు, నేలను కలుషితం కాకుండా అందరూ కృషి చేద్దాం. పచ్చదనం పెంపు, ఇంధన వనరులు పొదుపుగా వినియోగించడం అవసరం. అందులో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న సైకిళ్లు, ఈ -సైకిళ్లపై ప్రయాణిద్దాం. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటుదాం. రేపటి నా విశాఖ పర్యటనలో నేను సైకిల్‌పై ప్రయాణించి పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తాను. అంతా సహకరించాలని, మంచి కార్యక్రమానికి కలిసి రావాలని కోరుతున్నాను’ అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# దేశానికి యువతే ప్రాణం

మొదటిపేజీ తరువాయి

2005 నుంచి ఇప్పటి వరకు తనను విశ్వసించి అండగా నిలిచిన యువతకు పవన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిజాయితీ, నిబద్ధత, దేశభక్తి కలిగిన యువతను, చైతన్యవంతమైన నాయకులను తీర్చిదిద్దేందుకు తాను కృషి చేస్తానని పవన్ ప్రతిజ్ఞ చేశారు. నూతన భారత్.. జెన్‌జెడ్ తరం నుంచి అద్భుతమైన నాయకుల ఆవిర్భావానికి సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. జెన్‌జెడ్ తరం.. బుజ్జగింపు రాజకీయాలు, వంశపారంపర్య రాజకీయాలు, కుల రాజకీయాలు, విభజన రాజకీయాలు, ప్రాంతీయ రాజకీయాలతో విసిగిపోయిందని అభిప్రాయపడ్డారు. ఈ తరం.. జవాబుదారీతనం గల రాజకీయాలను తీసుకురాగల నాయకుల కోసం ఎదురుచూస్తోందని చెప్పారు. అంతేగానీ, ప్రపంచ వేదికలపై భారత్‌ను బలహీనపరిచే నాయకుల కోసం కాదన్నారు. బలమైన, పటిష్ఠమైన భారత్‌ను నిర్మించగల నాయకుల కోసం జెన్‌జెడ్ యువత ఎదురుచూస్తోందని ఎక్స్ ఖాతాలో పవన్ కల్యాణ్ పోస్ట్ చేశారు.

# రూ.2 లక్షల విలువైన పరుపులు పర్చి..

మొదటిపేజీ తరువాయి

“మృతదేహాలు, క్షతగాత్రుల తరలింపు కోసం బెడ్‌షీట్లు సహా రూ.2 లక్షల సామగ్రి ఇచ్చాం. మానవత్వం కోణంలో అందరూ సమానమే. తోటివారికి సాయం చేయడం నా కర్తవ్యం” అని రియాజుద్దీన్ చెప్పారు. ఈ కుటుంబం దాదాపు నాలుగు దశాబ్దాలుగా హోటల్‌కు ఎదురుగా పరుపుల దుకాణం నడుపుతోంది. పలువురు స్థానికులూ తమవంతు రెస్క్యూ చర్యల్లో పాల్గొన్నారు. వసీమ్ రాజా అనే వ్యక్తి.. క్షతగాత్రులకు సీపీఆర్ చేశారు. తాను ఓ ఆస్పత్రిలో పనిచేస్తున్నానని, ఆ అనుభవంతో సాయం అందించినట్లు ఆయన తెలిపారు. అగ్నిమాపక సిబ్బందితో కలిసి కొంతమంది.. ఘటనాస్థలం నుంచి మృతదేహాలు, క్షతగాత్రులను తరలించారు. ఇదిలా ఉండగా.. విపత్కర పరిస్థితుల్లో మానవత్వం చాటుకున్న రియాజుద్దీన్, అర్మాన్‌లపై సోషల్ మీడియాలో ప్రశంసలు వెల్లువెత్తాయి. ఇటువంటి గొప్ప పనులను అభినందించాలని, వారి సేవలను ప్రభుత్వం గుర్తించాలని నెటిజన్లు కోరారు. అదేవిధంగా వారికి జరిగిన నష్టానికి తగిన పరిహారం చెల్లించాలన్నారు.

# పలు కీలక నిర్ణయాలకు ఏపీ మంత్రివర్గం ఆమోదం

మొదటిపేజీ తరువాయి

అమరావతి: ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సుమారు 3 గంటలపాటు కొనసాగిన క్యాబినెట్ భేటీలో వివిధ అంశాలపై చర్చించి ఆమోదం తెలిపారు. కృష్ణా నదీ తీరంలో ‘అమరావతి ఐ’ ప్రాజెక్టు టెండర్లకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఆంధ్రప్రదేశ్ రిజర్వాయర్ల కేజ్ కల్చర్ పాలసీ-2025 ముసాయిదాకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మద్దువలస, ఏలేరు రిజర్వాయర్లలో కేజ్ కల్చర్ యూనిట్ల ఏర్పాటు ఆమోదం తెలిపింది.

**క్యాబినెట్ నిర్ణయాల్లో మరికొన్ని..**

ఏపీ ఏవియేషన్ పాలసీ-2026కు ఆమోదం

అమరావతి క్వాంటమ్ వ్యాలీకి కేటాయించిన భూముల రిజిస్ట్రేషన్‌పై స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు

మానవ అవయవాల మార్పిడి చట్టం అమలుకు ఆర్డినెన్స్ జారీ ప్రతిపాదనకు ఆమోదం

విశాఖ, చీరాలలో బీచ్ షాక్స్ ఏర్పాటుకు వీలుగా ఎక్సైజ్ పాలసీ మార్గదర్శకాలకు గ్రీన్‌సిగ్నల్

పోలవరం సహా ఇతర సాగునీటి ప్రాజెక్టు పనులకు పరిపాలనా అనుమతుల మంజూరు

హడ్కో నుంచి రూ.300కోట్ల రుణం కోసం ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు ప్రభుత్వ హామీ

జులై 1 నుంచి వీబీ-జీ-రాంజీ అమలుకు మంత్రివర్గం ఆమోదముద్ర

పలు సంస్థలకు భూ కేటాయింపులకు అంగీకారం తెలిపిన మంత్రివర్గం

# చార్మినార్ వద్ద ఇరానీ చాయ్ తాగిన కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

పాతబస్తీకి వెళ్లినప్పుడు అక్కడి ఇరానీ చాయ్ తాగకపోతే ఆ పర్యటనకు సంపూర్ణత్వమే ఉండదన్నారు కేటీఆర్.? హైదరాబాద్ పాతబస్తీ సంస్కృతికి అద్దం పట్టే ఇరానీ చాయ్ రుచిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇవాళ ఆస్వాదించారు. పాతబస్తీ పర్యటనకు వెళ్లిన ఆయన చార్మినార్‌కు ఆనుకుని ఉన్న నిమ్రా కేఫ్?ను సందర్శించారు. కేటీఆర్‌ను కేఫ్? నిర్వాహకులు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఉస్మానియా బిస్కెట్, ఇరానీ చాయ్ రుచిని కేటీఆర్ ఆస్వాదించారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కేటీఆర్ పాతబస్తీ రాకతో చార్మినార్ పరిసర ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది. అనంతరం కేటీఆర్ (ఎక్స్) వేదికగా తన జ్ఞాపకాలను పంచుకున్నారు. “పాతబస్తీకి వెళ్లినప్పుడు అక్కడి ఇరానీ చాయ్ తాగకపోతే ఆ పర్యటనకు సంపూర్ణత్వమే ఉండదు. చార్మినార్ పక్కనే ఉన్న ప్రముఖ నిమ్రా కేఫ్‌ను సందర్శించి, రుచికరమైన ఉస్మానియా బిస్కెట్లు, ఇరానీ చాయ్‌ని ఆస్వాదించాను” అని పేర్కొన్నారు.

# ప్రజా భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి కార్యాచరణ : జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**- గ్రామ ప్రగతికి ప్రత్యేక గ్రామ సభలు దోహదం**

**- ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక గ్రామ సభల నిర్వహణ**

**- కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలో పాల్గొన్న కలెక్టర్**

కోనరావుపేట, జూన్ -04 ప్రజా దివాస్

గ్రామ ప్రగతి, అభివృద్ధిపై చర్చించుకోవడానికి ప్రత్యేక గ్రామ సభలు దోహద పడతాయని, ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధికి కార్యాచరణ, ప్రణాళిక రూపొందించవచ్చని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్షాకాల సన్నద్ధత, పంట మార్పిడి, వ్యవసాయ, ఉద్యానవన శాఖల కార్యాచరణ ప్రణాళిక, బడి బాట, ఘన వ్యర్థాల నిర్వహణ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, విపత్తుల నిర్వహణ, పారిశుద్ధ్యం, మొక్కల పెంపకం, జల సంరక్షణ, అరైవ్-అలైవ్ తదితర అంశాలపై గ్రామ ప్రజలతో సుదీర్ఘంగా చర్చించి అవగాహన కల్పించారు. తమ మండల, గ్రామాల్లో ఉన్న అధికారులు శాఖల వారీగా ఏయే కార్యక్రమాలు చేపడుతున్నారు అనే విషయాలపై సంపూర్ణ అవగాహన ప్రజలు కలిగి ఉండాలని అన్నారు. వర్షాకాల సన్నద్ధతపై అధికారులు సూచించిన విషయాలను ప్రజలు పాటించాలని కలెక్టర్ అన్నారు. వర్షాకాలానికి ముందే గ్రామాల్లోని డ్రైనేజీలు శుభ్రం చేయడం గ్రామ పంచాయితీ బాధ్యత అని తెలిపారు. డ్రైనేజీల్లో ప్లాస్టిక్, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయవద్దని కోరారు. ఘన వ్యర్థాల నిర్వహణ - 2026 పై ప్రజలు ఖచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని, చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలని సూచించారు. తడి, పొడి, సానిటరీ, ప్రత్యేక చెత్త గా వేరు చేసి గ్రామ పంచాయితీ వాహనానికి అందించాలని అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్వహణపై అవగాహన పొందాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ వార్డులో చెత్తను వేరు చేసి కంపోస్ట్ షెడ్ కు తరలించే బాధ్యత ప్రతీ వార్డు సభ్యులు తీసుకోవాలని సూచించారు. మన ఆరోగ్యం పాడవకుండా ఉండాలంటే స్వచ్ఛందంగా ఈ సూచనలు పాటించాలని కలెకర్ పేర్కొన్నారు. తాగునీటి సరఫరాకు సంబంధించి క్రమం తప్పకుండా నీటి ట్యాంకులను బ్లీచింగ్ తో సిబ్బంది శుభ్రం చేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు రాకుండా స్వచ్ఛమైన నీటి సరఫరా అందించే బాధ్యత అధికారులపై ఉంటుందని, నీటి సరఫరా, నిర్వహణ సక్రమంగా లేకపోతే ప్రజలు అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. పంటల వైవిధ్యంపై రైతులు వ్యవసాయ అధికారులు అందించే సలహాలు, సూచనలు పాటించాలని, ఎల్నినో ప్రభావం దృష్ట్యా పంటలు సాగు చేసేముందు వ్యవసాయ అధికారులను సంప్రదించి, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తే ఇబ్బందులు కలగకుండా ఉంటుందని అన్నారు. ఆయిల్ పామ్, కూరగాయలు, పత్తి, తదితర లాభదాయక పంటలను సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని సూచించారు. ఆయిల్ పామ్ కు సంబంధించి సిద్దిపేట జిల్లా నర్మెట లో పరిశ్రమ ఉందని, పండించిన దిగుబడిని పరిశ్రమకు తీసుకువెళ్ళడానికి దూర భారం కూడా లేదని గుర్తు చేశారు. ఆయిల్ పామ్ సాగు చేయడానికి మొక్కలకు, డ్రిప్ కు సబ్సిడీ కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో అంతర పంటలను సాగు చేసేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. వరిలో సన్న వడ్లను సాగు చేస్తే బోనస్ అందించడం జరుగుతుందని, సన్న వడ్ల సాగుపై రైతులు దృష్టి సారించాలని కోరారు. పంట మార్పిడి చేయకపోతే నేల సారం తగ్గుతుందనే విషయాన్ని రైతులు గమనించాలని పేర్కొన్నారు. అరైవ్ - అలైవ్ లో భాగంగా రోడ్డు భద్రతపై అందరికీ అవగాహన కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాల సంఖ్య నియంత్రించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ద్విచక్రవాహనం నడిపే ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని అన్నారు. ప్రతీ నెల రోడ్డు భద్రత సమావేశాలు నిర్వహించి, రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి అవసరమయ్యే చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర



సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరించే బీఎల్ఓ లకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శాల మేరకు ఈ ఈ నెల 25 వ తేదీ నుండి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. గుర్తింపు కార్డులు చూపించి మ్యాపింగ్ ప్రక్రియకు సహకరించాలని కోరారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 12 వ తేదీ వరకు పర్యావరణ అంశాలపై కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. అనంతరం గ్రామంలోని నర్సరీ, కంపోస్ట్ షెడ్‌ను కలెక్టర్ పరిశీలించారు. లక్ష్యానికి అనుగుణంగా మొక్కల పెంపకంపై దృష్టి సారించాలని సూచించారు. కంపోస్ట్ షెడ్‌ను పూర్తిగా వినియోగంలోకి తీసుకువచ్చి చెత్తను తప్పనిసరిగా నాలుగు విభాగాలుగా వేరు చేసి శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ కె.ఎస్.బి కుమారి, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి లక్ష్మీనారాయణ, వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్, మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ అన్వర్, ఇంట్రా ఈఈ సుమలత, జిల్లా వైద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, సర్పంచ్ స్వాతి, తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ స్నిగ్ధ, అటవీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల జిల్లాలో ఇద్దరు పిల్లలతో సహా వివాహిత అదృశ్యం..

**భర్తతో గొడవపడి ఇంటి నుంచి వెళ్ళిపోయిన ఘటన.. కేసు నమోదు చేసిన పోలీసులు..**



వీర్నపల్లి మండలం /ప్రజాదివాస్ జూన్ 04

వీర్నపల్లి మండలం జవహర్‌లాల్ నాయక్ తండాలో చోటుచేసుకున్న ఘటన స్థానికంగా కలకలం రేపింది. కుటుంబ కలహాల నేపథ్యంలో ఇద్దరు చిన్నారులతో సహా ఒక మహిళ అదృశ్యమైనట్లు ఎస్సై వి. లక్ష్మణ్ గురువారం వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన భూక్య లలిత, తన భర్త భూక్య రమేష్‌తో బుధవారం సాయంత్రం గొడవపడింది. మనస్తాపానికి గురైన లలిత, ఆ వెంటనే తన ఇద్దరు కుమారులు భూక్య వర్షిత్, భూక్య నిహాన్‌లను తీసుకుని ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో, రమేష్ గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఆచూకీ తెలిసిన వారు వీర్నపల్లి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# జిల్లాలో స్కూళ్లు, కాలేజీలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల భద్రతపై ఆర్టీఓ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది...



రాజన్న సిరిసిల్ల జిల్లా /ప్రజాదివాస్ జూన్ 04

విద్యా సంస్థలకు చెందిన బస్సులు తప్పనిసరిగా ఫిట్నెస్ పరీక్షలు పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. నిబంధనలు పాటించని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.

జూన్ నెలలో వేసవి సెలవులు ముగియడంతో జిల్లాలోని స్కూళ్లు, కాలేజీలు తిరిగి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థుల రవాణా భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా ఆర్టీఓ శాఖ ముందస్తు చర్యలు చేపడుతోంది. జిల్లాలో మొత్తం 168 విద్యా సంస్థలకు చెందిన బస్సులు ఉండగా, ఇప్పటివరకు కేవలం 87 బస్సులు మాత్రమే ఫిట్నెస్ సర్టిఫికేట్ పొందినట్లు జిల్లా రవాణా శాఖ ఆర్టీఓ శ్రీనివాస్ తెలిపారు. మిగిలిన వాహనాల యజమానులు వెంటనే ఫిట్నెస్ పరీక్షలు పూర్తి చేయించుకోవాలని సూచించారు. ఫిట్నెస్ లేని బస్సులను రోడ్లపై నడిపితే వాటిని సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల ప్రాణ భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. అలాగే విద్యా సంస్థల బస్సుల డ్రైవర్లు ఇంటర్నేషనల్ డ్రైవర్ ట్రైనింగ్ స్కూల్‌లో మూడు రోజుల శిక్షణ పూర్తి చేసి సర్టిఫికేట్ తీసుకురావాలని తెలిపారు. ఆ సర్టిఫికేట్ ఉన్న డ్రైవర్లు ఉన్న బస్సులకే ఫిట్నెస్ చేస్తామని చెప్పారు. స్కూల్ బస్సుల్లో అన్ని భద్రతా ప్రమాణాలు పాటించి, ప్రమాదాలు జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని విద్యా సంస్థల యాజమాన్యాలకు ఆర్టీఓ శ్రీనివాస్ సూచించారు.

# ఆయిల్ పామ్, సన్న వడ్లు సాగు చేయడంపై రైతులు దృష్టి పెట్టాలి

**- కొనుగోళ్ళు వేగవంతం చేసి పూర్తి చేయాలి**

**- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**- వేములవాడ, వేములవాడ రూరల్, చందుర్తి, రుద్రంగి మండలాల్లో పలు ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ**



వేములవాడ, వేములవాడ రూరల్, చందుర్తి, రుద్రంగి/ప్రజాదివాస్ జూన్ 04

ఆయిల్ పామ్, సన్న వడ్లను సాగు చేయడంపై రైతులు దృష్టి పెట్టాలని, లాభదాయక పంటల సాగుకు ముందుకు రావాలని, వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ కోరారు. గురువారం వేములవాడ మండలం బాలా నగర్, వేములవాడ రూరల్ మండలం వట్టెంల, ఫాజుల్ నగర్, చందుర్తి మండలం మల్యాల, రుద్రంగి మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియపై ఆరా తీశారు. రైతులతో మాట్లాడి పంట మార్పిడి, లాభదాయక పంటల సాగుకు ప్రోత్సాహం, తదితర అంశాలపై చర్చించారు. తుది దశకు చేరుకున్న ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేలా చూడాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం సేకరించారు అనే వివరాలను ఆరా తీశారు. తూకం వేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి తరలించి కొనుగోళ్ళు పూర్తి చేసేలా చూడాలని ఆదేశించారు. రైతులు పంట మార్పిడిపై దృష్టి పెట్టి లాభదాయక పంటలను సాగు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఆయిల్ పామ్ సాగు చేస్తే మొక్కలు, డ్రిప్ కు ప్రభుత్వం సబ్సిడీ అందజేస్తుందని తెలిపారు. సన్న వడ్లు, ఇతర ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని కోరారు. ఆయిల్ పామ్ ను సాగు చేస్తున్న రైతుల అనుభవాలను తెలుసుకుని అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు.

# తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ సంక్షేమ శాఖ మంత్రికి వినతి పత్రం అందజేత

ముస్తాబాద్/జూన్ 4 ప్రజా దివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో గతంలో నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం పనులు నిధులు లేక పనులు నిలిచిపోయాయి ఈ సందర్భంగా ఈరోజు సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ముస్తాబాద్ మండల అంబేద్కర్ భావన నిర్మాణానికి 50 లక్షల రూపాయల నిధులను కేటాయించాలని వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణము పూర్తయితే మండలంలో నిరుద్యోగులైన యువతి యువకులకు పోటీ పరీక్షలకు ఉపయోగపడే విజ్ఞాన కేంద్రముగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పెద్దిగారి శ్రీనివాస్ బాణయ్య నాగరాజ్ ఓరగంటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# రుద్రంగి శివార్లో వెంకటేశ్వర గండి ఆలయ సమీపంలో అదుపుతప్పి చెట్టును ఢీకొన్న బైక్

రుద్రంగి మండలం ప్రజాదివాస్ జూన్ 04

రుద్రంగి శివార్లో వెంకటేశ్వర గండి ఆలయ సమీపంలో అదుపుతప్పి చెట్టును ఢీకొన్న బైక్ పేషెంట్ పేరు మల్లేశం వయసు 53 భార్యా పేరు మంజుల ఊరు వట్టి మల్ల చుట్టాలింటికి రుద్రంగి నుంచి వట్టిమల్లకి పోతూ ఉండదారిలో రుద్రంగి లింగంపేట జంగల్ మధ్యలో బండి చెట్టుకు గుద్దుకొని టూ వీలర్ యాక్సిడెంట్ అవ్వడం జరిగింది తీవ్ర గాయాలతో ఉన్నాడు పేషెంట్ ఎడమ కాలుకి తీవ్ర గాయాలు అవ్వడంతో మూడు జాగాలు విరిగినట్టు తెలుస్తుంది దీనికి రుద్రంగి అంబులెన్స్ 108 జుమీ మలావత్ గణేష్ాఅశ్రీశీ అభిలాష్ వేములవాడ గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించారు



# మృత్యువు కుటుంబాలకు అండగా డా.పెసర్ విజయ్ చందర్ రెడ్డి

ప్రజా దివాస్



దామెర మండలం ల్యాదెళ్ల గ్రామానికి చెందిన సిందే శ్రీనివాస్--తిరుపతి తండ్రి సిందే బాపు రావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన సందర్భంగా వారి దశదిన కర్మలో పాల్గొని,వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బీజేపీ భద్రాది కొత్తగూడెం జిల్లా ఇంచార్జీ డా.పెసరు విజయచందర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేల్పుల రాజ్‌కుమార్ , ములక ప్రసాద్ , డెంగు నవీన్ , బూత్ అధ్యక్షులు అన్నబోయిన రోహిత్ , బత్తుల సుమంత్ , ననబోయిన శ్రీనివాస్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా టూరిజం హబ్ గా మార్చడమే లక్ష్యం

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ/ప్రజాదివాస్ జూన్ 04

వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా టూరిజం హబ్ గా మార్చడమే లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం వేములవాడ పట్టణంలో తిప్పాపూర్ లో మూడవ బ్రిడ్జి స్లాబ్ పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు..వారు మాట్లాడుతూ వేములవాడ రాజన్న ఆలయ సన్నిధిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో , జిల్లా మంత్రుల సహకారంతో , జిల్లా అధికారుల సమన్వయంతో రాజన్న ఆలయంతో పాటు వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నాం అన్నారు..ఇప్పటికే 150 కోట్లు విడుదల చేసుకొని రాజన్న ఆలయ అభివృద్ధి పనులను శిరవేయంగా కొనసాగుతున్నాయని అన్నారు.. గత ప్రభుత్వ




హయాంలో అభివృద్ధి శిలాఫలకలకే పరిమితమై వారిచ్చిన వాగ్దానాలన్నీ నీటి మూటలు అయ్యాయని అన్నారు.. 2015 లో మూడో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు చేయడం మరిచిపోయారని ఎద్దేవ చేశారు.. కనీసం భూసేకరణ చేయకుండా వారు కేవలం వారు ప్రజలను మభ్య పెట్టారని అన్నారు..ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడో బ్రిడ్జి భూసేకరణ కోసం 6 కోట్ల 97 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు... గత ప్రభుత్వం హయంలో వారు కేవలం ఓట్లు దండుకోవడానికి మాత్రమే శిలాఫలకాలు వేశారని అభివృద్ధి చేయడానికి ఏమాత్రం కాదన్నారు..దానికి సజీవ సాక్షాలుగా తిప్పాపూర్ మూడవ బ్రిడ్జి కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు పనులకు భూసేకరణ చేయకుండా కేవలం శిలాఫలకాలే వేశారని తెలిపారు.. ప్రాజెక్టు నిర్మాణానికి ప్రజా ప్రభుత్వంలో భూసేకరణకు నిధులు విడుదల చేసి భూ సేకరణ చేయడం జరిగిందన్నారు... ఇప్పటికి ప్రాజెక్టు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి అన్నారు.. రాజన్న ఆలయం ముందు నుంచి తిప్పాపూర్ బ్రిడ్జి వరకు 80 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని త్వరలోనే లైటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సుమారు 1000 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు..బ్రిడ్జి నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్మాణాలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు

# ఎస్.రాజా బి,సీతారాములుని మర్యాదపూర్వకంగా కలిసిన కందుకూరి నరేష్

ప్రజా దివాస్




బుధవారం ఎంప్లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ విభాగం రీజినల్ డిప్యూటీ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.రాజాని,అలాగే హైదరాబాద్‌కు బదిలీపై వెళ్తున్న బి,సీతారాములుని మర్యాదపూర్వకంగా కలిసి బొకే,శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీ న్ స్ ఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,మనోహర్ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్,మొక్కిరాల జనార్దన్ రావు పరకాల నియోజకవర్గ బాధ్యులు, కందుకూరి నరేష్ టీ న్ స్ ఫ్ విద్యార్థి నాయకులు దండుగుల అశోక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,ఎస్.రాజా తమ నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణించి యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.అలాగే హైదరాబాద్‌కు,బదిలీపై వెళ్తున్న బి.సీతారాములు తమ సేవలను మరింత విస్తృతంగా అందించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు ,తెలిపారు.వీరిరువురూ ప్రజా సేవలో మరింత గుర్తింపు పొందాలని, వారి సేవలు యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలియజేశారు.

# ధాన్యం కొనుగోళ్లు, తరలింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**- అపరెల్ పార్క్, గోదాముల్లో ధాన్యానికి అనుగుణంగా హమాలీల సంఖ్యను పెంచాలి**

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష**

రాజన్న సిరిసిల్ల, జూన్ - 04 ప్రజా దివాస్

జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు, తరలింపుపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ధాన్యం కొనుగోళ్లు, అన్ లోడింగ్, వాహనాలు, ఇతర అంశాలపై పౌర సరఫరాల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, సహకార శాఖ, మెప్మా, రవాణా శాఖ, వ్యవసాయ శాఖ, తదితర శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి గురువారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, హమాలీల సంఖ్య, గన్ని సంచులు, ఇప్పటివరకు ఎన్ని కొనుగోలు కేంద్రాలు మూసి వేశారు.. తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు.అపరెల్ పార్క్, గోదాముల్లో ధాన్యానికి అనుగుణంగా హమాలీల సంఖ్యను పెంచాలని సూచించారు. కొనుగోళ్ల ప్రక్రియలో వేగం పెంచాలని ఆదేశించారు. కొనుగోళ్లు తుది దశకు చేరిన కేంద్రాల నుంచి హమాలీలు, వాహనాలను ఇతర కేంద్రాలకు తరలించాలని సూచించారు. ధాన్యానికి



అనుగుణంగా ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చాలని ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు, తరలింపు, అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతంగా చేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

# అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం దివ్య కళ్యాణం నిర్వహించిన ఎమ్మెల్యే జారె

ప్రజా దివాస్



భద్రాచలం అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించి అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలంతా సుఖశాంతులు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ క్రమంలో అర్చక స్వాములు వేదాశీర్వచనం అందజేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు

# మండలంలోపలు గ్రామాలలో ప్రత్యేక గ్రామసభలు





**- 99 రోజుల ప్రణాళికలో భాగంగా**

ముస్తాబాద్/ జూన్ 4 ప్రజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో 99 రోజుల ప్రణాళిక లో భాగంగా మండలంలోని పలు గ్రామాలలో నేటి నుండి తేదీ 4-6-2026 ప్రత్యేక గ్రామసభలు ఆయా గ్రామాలు తుర్కపల్లి ఆవునూరు రామ్ లక్ష్మణ్ పల్లి గూడెం కొండాపూర్ రామ్ రెడ్డి పల్లి సర్పంచుల అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు తేదీ 6-6-2026 రోజున గూడూర్ నామాపూర్ చిప్పలపల్లి గోపాల్ పల్లి చీకోడ్ మొరాయిపల్లి తేదీ 8-6-2026 మద్దికుంట మోహినికుంట వెంకట్రావుపల్లి బదనకల్ మొర్రాపూర్ తేదీ 10-6-2026 రోజున ముస్తాబాద్ పోతుగల్ గన్నేవారిపల్లె సేవాలాల్ తండా తెర్లమద్ది గ్రామాలలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామసభలు నిర్వహిస్తామని ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి మండల రెవెన్యూ అధికారి మండల పంచాయతీరాజ్ అధికారి మండల వ్యవసాయ అధికారి విద్యుత్ అధికారి ఏపీఓ ఎస్ఐ ఏపీఎం ఏఈ పిఆర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు హాజరై గ్రామసభలను విజయవంతం చేయాలని మండల అభివృద్ధి అధికారి లచ్చాలు తెలిపారు

# తడి పొడి చెత్త బుట్టల పంపిణీ చేసిన ఎంపీడీవో శంకర్

**- ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ఓ సువర్ణ గ్రామ సర్పంచ్ బేకరి రాజు**

ప్రజా దివాస్



ఆందోల్ నియోజకవర్గం లోని పుల్కల్ మండలం పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో బుధవారం నాడు గ్రామంలోని ప్రతి ఇంటికి తడి పొడి చెత్త బుట్టలను పంపిణీ చేశారు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు తడి చెత్త పొడి చెత్త లను వేరువేరుగా వేసుకోనేందుకు ప్రతి ఒక్క కుటుంబానికి రెండు చెత్త బుట్టలను అందజేశారు దీంతో గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో శంకర్ ఎంపీ ఓ సువర్ణ గ్రామ సర్పంచ్ బేకరీ రాజు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వరి కొయ్యలు తగలబెడుతుండగా మంటలు అంటుకుని రైతు దుర్మరణం..

మిరుదొడ్డి మండలం/ప్రజాదివాస్ జూన్ 04

వ్యవసాయ పొలంలో వరి కొయ్యలను తగలబెడుతుండగా జరిగిన ప్రమాదంలో ఓ రైతు మంటలు, దట్టమైన పొగలో చిక్కుకుని ఊపిరాడక అక్కడికక్కడే సజీవదహనమైన విషాద సంఘటన సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మద్దెల మల్లయ్య (60) తన పొలంలో వరి కొయ్యలను తగలబెట్టడానికి నిప్పు పెట్టారు. ఆ సమయంలో గాలి తీవ్రత ఎక్కువగా



ఉండటంతో మంటలు ఒక్కసారిగా పెద్దయెత్తున లేచాయి. చూస్తుండగానే పొలం చుట్టూ దట్టమైన పొగ అలుముకుంది. పొగ తీవ్రతకు ఊపిరి పీల్చుకోలేక, తీవ్రమైన వేడి కారణంగా మల్లయ్య స్పృహతప్పి పొలంలోనే పడిపోయారు. అదుపుతప్పిన మంటలు ఆయనకు సైతం అంటుకోవడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మిరుదొడ్డి పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు.

# జిల్లా వ్యాప్తంగా బుధవారం రోజు రాత్రి వరకు డ్రంక్ అండ్ డ్రైవ్, నంబర్ ప్లేట్ తొలగింపుపై స్పెషల్ డ్రైవ్.

**- మద్యం సేవించి వాహనాలు నడిపిన,వాహనాలకు నంబర్ ప్లేట్ తొలగించిన కేసులు తప్పవు.**
**- మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 55 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు.**
**- వాహనాలకు నంబర్ ప్లేట్ తొలగించిన,కనపడకుండా మార్ఫింగ్ చేసిన 24 వాహనాలు గుర్తింపు.**
**- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.**

ప్రజా దివాన్

జిల్లా వ్యాప్తంగా బుధవారం రోజు రాత్రి వరకు డ్రంక్ అండ్ డ్రైవ్, నంబర్ ప్లేట్ తొలగింపుపై స్పెషల్ డ్రైవ్.మద్యం సేవించి వాహనాలు నడిపిన,వాహనాలకు నంబర్ ప్లేట్ తొలగించిన కేసులు తప్పవు.మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 55 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు.

వాహనాలకు నంబర్ ప్లేట్ తొలగించిన,కనపడకుండా మార్ఫింగ్ చేసిన 24 వాహనాలు గుర్తింపు.జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే. ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ....జిల్లాలో మద్యం సేవించి వాహనాలు నడపడం , వాహనాలకు నంబర్ ప్లేట్ తొలగించి వాహనాలు నడపడం, నంబర్ ప్లేట్ మార్ఫింగ్ చేసి వాహనాలు నడపడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా, విస్తృతంగా ప్రతి రోజు అన్ని పోలీస్ స్టేషన్ల పరోధిలో వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.బుధవారం రోజున జిల్లా వ్యాప్తంగా రాత్రి వరకు నిర్వహించిన వాహనాల తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 55 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, వాహనాలకు నంబర్ ప్లేట్ తొలగించిన,కనపడకుండా మార్ఫింగ్ చేసిన 24 వాహనాలు గుర్తించడం జరిగిందన్నారు.ప్రతి వాహనదారుడు తన వాహనానికి నంబర్ ప్లేట్‌ను స్పష్టంగా కనిపించే విధంగా తప్పనిసరిగా ఏర్పాటు తెలిపారు.వాహనాలకు సరైన నంబర్ ప్లేట్లు ఉండడం వల్ల దొంగిలించబడిన వాహనాలను సులభంగా గుర్తించడంతో పాటు,నేరాలకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం సులభమవుతుందన్నారు. వాహనదారులకు గమనిక జిల్లాలో నెంబర్ లేకుండా కానీ నంబర్ ప్లేట్ ఏర్పడకుండా ఏదైనా అడ్డుపెట్టిన,సగం నంబర్లు తొలగించి వాహనం నడిపితే చీటింగ్ కెసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపినారు. ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ....జిల్లాలో మద్యం సేవించి వాహనాలు నడపడం , వాహనాలకు నంబర్ ప్లేట్ తొలగించి వాహనాలు నడపడం, నంబర్ ప్లేట్ మార్ఫింగ్ చేసి వాహనాలు నడపడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా, విస్తృతంగా ప్రతి రోజు అన్ని పోలీస్ స్టేషన్ల పరోధిలో వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం



జరుగుతుందని తెలిపారు.బుధవారం రోజున జిల్లా వ్యాప్తంగా రాత్రి వరకు నిర్వహించిన వాహనాల తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 55 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, వాహనాలకు నంబర్ ప్లేట్ తొలగించిన,కనపడకుండా మార్ఫింగ్ చేసిన 24 వాహనాలు గుర్తించడం జరిగిందన్నారు.ప్రతి వాహనదారుడు తన వాహనానికి నంబర్ ప్లేట్‌ను స్పష్టంగా కనిపించే విధంగా తప్పనిసరిగా ఏర్పాటు తెలిపారు.వాహనాలకు సరైన నంబర్ ప్లేట్లు ఉండడం వల్ల దొంగిలించబడిన వాహనాలను సులభంగా గుర్తించడంతో పాటు,నేరాలకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం సులభమవుతుందన్నారు. వాహనదారులకు గమనిక జిల్లాలో నెంబర్ లేకుండా కానీ నంబర్ ప్లేట్ ఏర్పడకుండా ఏదైనా అడ్డుపెట్టిన,సగం నంబర్లు తొలగించి వాహనం నడిపితే చీటింగ్ కెసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపినారు.
9

# యువతి అదృశ్యం

**- కేసు నమోదు చేసిన కొనరావుపేట పోలీసులు**

ప్రజా దివాన్



కోనరావుపేటమండల పరిధిలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన పల్లి పావని (25) అనే యువతి అదృశ్యమైనట్లు కొనరావుపేట పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం... మామిడిపల్లి గ్రామానికి చెందిన పల్లి నరసయ్య కుమార్తె పావని, మంగళవారం (తేదీ 02-06-2026) మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో సిరిసిల్ల పట్టణానికి వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్ళింది.అయితే, రాత్రి గడుస్తున్నా ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు బంధువులు, తెలిసిన వారి ఇళ్లలో వెతికినా ఫలితం లేకపోయింది. దీంతో యువతి తండ్రి పల్లి నరసయ్య బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.బాధితుడి ఫిర్యాదు మేరకు కొనరావుపేట స్టేషన్ హౌస్ ఆఫీసర్, ఏఎస్ఐ తిరుమల బాబు గారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.గమనిక: ఈ యువతి కి సంబంధించిన ఎలాంటి సమాచారం లభించినా వెంటనే కొనరావుపేట పోలీస్ స్టేషన్ అధికారులకు సమాచారం అందించాల్సిందిగా పోలీసులు కోరారు.

# యాదవ సంఘం రాష్ట్ర మండల నాయకు లకు సన్మానం



ప్రజా దివాన్

గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామానికి చెందిన కొక్కు దేవేందర్ యాదవ్ ( రాష్ట్ర యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు) గంభీరావుపేట యాదవ సంఘం మండల అధ్యక్షులు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ గంభీరావుపేట మండల యాదవ సంఘం అధ్యక్షులను ముస్తఫానగర్ యాదవ సంఘం ముస్తఫానగర్ అధ్యక్షులు కంటే వెంకటి మరియు సంఘం సభ్యుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ జాతి సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు గ్రామాలలో యాదవులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని యాదవ సంఘం సభ్యులకు వారు సూచించారు.సభ్యులు కంటే స్వామి సుద్దాల రాజయ్య సత్తయ్య దోమకొండ మల్లేష్ హనుమయ్య రాజలింగం దోమకొండ శేఖర్ కొక్కు రాజయ్య మధు దేవేందర్ మారబోయిన కృష్ణమూర్తి బాబు శ్రీనివాస్ తిరుపతి దేవయ్య వెంకటి లింగం దేవయ్య తదితరులు పాల్గొన్నారు

# ఈఏపీసెట్ ఉత్తీర్ణులకు షాదాన్ ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. హిమబిందు శుభాకాంక్షలు

**- 2026-27 విద్యాసంవత్సరానికి అడ్మిషన్ల వివరాల వెల్లడి.**
**- మహిళలకై ఏర్పాటైన మొట్టమొదటి మైనారిటీ అటానమస్ ఇన్స్టిట్యూట్.**

ప్రజా దివాన్

తెలంగాణ ఈఏపీసెట్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులందరికీ ఖైరతాబాద్‌లోని ప్రముఖ షాదాన్ ఉమెన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. హిమబిందు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. గురువారం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఒక ప్రకటనలో ఆమె 2026-27 విద్యాసంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి. హిమబిందు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోనే మహిళల సంక్షేమం, ఉన్నత విద్యాభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన మొట్టమొదటి మైనారిటీ ఇంజనీరింగ్ కళాశాల షాదాన్ అని కొనియాడారు. షాదన్ ఉమేన్స్ కాలేజీ అఖిల భారత సాంకేతిక విద్యా మండలి గుర్తింపు,




జేఎన్‌టీయూహెచ్ అనుబంధంతో పాటు యుజిసి ఆటోనమస్ హోదాను కలిగి ఉందని ఆమె స్పష్టం చేశారు. రాబోయే వెబ్ కౌన్సిలింగ్‌లో పాల్గొనే విద్యార్థినులు కళాశాల కౌన్సిలింగ్ కోడ్ ను ఎంచుకోవచ్చని సూచించారు. అందుబాటులో ఉన్న కోర్సులు:కళాశాలలో అత్యాధునిక సాంకేతికతకు అనుగుణంగా యూజీ విభాగంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ , ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ , డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ , మరియు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు పీజీ విభాగంలో ఎంటెక్ మరియు ఎంబీఏ కోర్సులను కూడా అందిస్తున్నట్లు వివరించారు. అత్యుత్తమ అర్హత కలిగి, సుదీర్ఘ అనుభవం ఉన్న అధ్యాపకులతో నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని వైస్ ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థినుల నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేకంగా ఇంటర్న్‌షిప్‌లు, పారిశ్రామిక సందర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. క్యాంపస్ రిక్రూట్‌మెంట్ల ద్వారా ప్రతి ఏటా వందలాది మంది విద్యార్థినులకు టాప్ ఎంఎన్‌సీ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. కళాశాలలో అత్యాధునిక ల్యాబ్‌లు, డిజిటల్ తరగతి గదులు మరియు వై-ఫై సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలు ఉన్నాయన్నారు. ఖైరతాబాద్ కేంద్రంగా ఉన్న తమ కళాశాలకు నగరంలోని అన్ని ప్రాంతాల నుండి ఆర్టీసీ బస్సులు, మెట్రో రైలు మరియు ఎంఎంటీఎస్ (వీమీూ) రైలు ద్వారా అద్భుతమైన రవాణా సౌకర్యం ఉందని డాక్టర్ పి. హిమబిందు ఈ సందర్భంగా తెలియజేశారు.

# సీపీఆర్ చేసి నిండు ప్రాణాన్ని కాపాడిన కోర్టు కానిస్టేబుల్ భాస్కర్.

**- జిల్లా కోర్టు ఆవరణలో గుండె నొప్పితో కుప్పకూలిని వ్యక్తికి సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడిన కొనరావుపేట కోర్టు కానిస్టేబుల్ భాస్కర్.**
**- కోర్టు కానిస్టేబుల్ భాస్కర్ ని అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్బేరీర్లోనే బి.గితే**

ప్రజా దివాన్



రాజన్న సిరిసిల్ల జిల్లా కోర్టు ఆవరణలో ఇల్లంతాకుంట మండలం కట్కూరు గ్రామానికి చెందిన వెంకటేశం కోర్టు కి హాజరు కాగా అకస్మాత్తుగా గుండె నొప్పితో కుప్పకులగా అక్కడే ఉన్న కొనరావుపేట పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ భాస్కర్ సకాలంలో స్పందించి సీపీఆర్ చేయడంతో బాధితుడు స్పృహలోకి రావడంతో పాటు ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు.కానిస్టేబుల్స్ చాకచక్యంగా వ్యవహరించడంతో వెంకటేశం ప్రాణాలతో బయటపడ్డారు. సీపీఆర్ చేసి వ్యక్తి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ లను నెటిజన్లు అభినందిస్తున్నారు.హార్ట్ ఎటాక్ వచ్చిన వారికి తక్షణం సాయపడేలా పోలీసులకు ఉన్నతాధికారులు ఇప్పించిన సీపీఆర్ శిక్షణ ఓ నిండు ప్రాణం నిలబెట్టింది.

# మూడవ విడత దోస్త్ ద్వారా డిగ్రీలో అడ్మిషన్స్ కు చివరి అవకాశం

**- ప్రిన్సిపల్ ప్రొఫెసర్. వి. విజయలక్ష్మి**

ప్రజా దివాన్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణైన విద్యార్థులు డిగ్రీ ( బి ఎ , బి కం. బీఎస్సీ ) ప్రవేశాల కోసం దోస్త్ మూడో విడత ఆన్ లైన్ దరఖాస్తులను ఈనెల 15 వరకు సమర్పించవచ్చని ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేట ప్రిన్సిపాల్ ప్రొఫెసర్.వి. విజయలక్ష్మి గారు తెలిపారు. నూతన భవనం,అత్యాధునిక ల్యాబ్స్, విశాలమైన క్రీడా ప్రాంగణం, నిరంతర జాబు డ్రైవ్స్, కెరీర్ మెంటరింగ్ వంటి ఆధునాతన వసతులు తమ కళాశాలలో ఉన్నాయన్నారు. అదేవిధంగా బి ఎఫ్ ఎస్ ఐ. ఏ ఈ డి పి. కోర్సులో చేరి అప్రెంటిస్షిప్ పొందుతూ కోర్సు పూర్తయిన తర్వాత ఉద్యోగం పొందవచ్చు అని తెలియజేశారు. విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. సహాయం కోసం కళాశాలలోనే దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ అందుబాటులో ఉంటుందన్నారు.



## ఒక ఫోన్ కాల్ తో జిల్లా బాలల పరిరక్షణ అధికారులు వచ్చేలా చేసిన శేఖర్ సేనాపతి

- బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా మన

ప్రజా దివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ దేవాలయ గుడి చెరువు కట్ట వెనుక భాగంలో గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద పిల్లలను జిల్లా బాలల పరిరక్షణ అధికారి కవిత మేడం సందర్శించి, పిల్లలను వారి తల్లిదండ్రులను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలను బడికి పంపించని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి పాఠశాలల ప్రారంభ సమయం వచ్చిన వేల పిల్లలను దగ్గరలో ఉన్న పాఠశాలలకు చేర్చి బాధ్యతగా వాళ్లకు అవగాహన చేయడం జరిగింది. కొంతమంది పిల్లలు ఆధార్ కార్డు లేని వారిని కూడా పాఠశాలల్లో చేర్చే బాధ్యత తీసుకున్నారు. ఈరోజు ఆ పిల్లల వివరాలు తల్లిదండ్రుల ఫోన్ నెంబర్స్ సేకరించిన రాజన్న సిరిసిల్ల జిల్లా బాలల పరిరక్షణ అధికారి కవిత మేడం గారు జరిగింది.

## ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో భవన నిర్మాణ కార్మికులకు మజ్జిగ వితరణ

- శ్రీ రాజరాజేశ్వర సేవ సమితి స్వచ్ఛంద సేవ సంస్థలను వేముల మార్కండేయ ఆధ్వర్యంలో

ప్రజా దివాస్

శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో వేసవికాలంలో బాటసారులకు.. వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజలకు .. వ్యవసాయ కూలీలకు భవన నిర్మాణ కార్మికులకు అలసిపోయే వారికి దాహం తీరుస్తూ మజ్జిక వితరణ చల్ల తయారు చేసి ప్రజలకు అందిస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థలను వేముల మార్కండేయులు అభినందించారు వడదెబ్బకు చాలామంది వృద్ధులు వ్యవసాయ కూలీలు గ్రామీణ ప్రజలు చనిపోవుచున్నారు. ఈ సమయంలో మానవసేవయే మాధవసేవా అని భావించి ప్రజలకు చిరు సహాయం చేయడానికి దాహం తీర్చడానికి వేసవికాలంలో ఉచితంగా మజ్జిగ అందజేస్తూ ప్రజలను ఆదుకుంటున్న సందర్భం ప్రజలను ఆకట్టుకుంది. కొందరు దాతలు కొందరు మానవతా హృదయం స్పందించి ఇలాంటి మంచి కార్యక్రమం చేస్తున్నందుకు భారత్ నిర్మాణ వాలంటరీ వేముల మార్కండేయులు అభినందించారు. దాతలు గంగిశెట్టి శ్రీనివాస్ బెజవాడ నాగరాజు ఉడ్నాల సత్యనారాయణ డాక్టర్ జింక మహేందర్ చేపూరి నాగరాజు నంగునూరు శ్రీకాంత్ లయన్ పోకల యాదగిరి లయన్ సాయి కిషోర్ నెల రోజుల నుంచి మజ్జిగ తయారు చేస్తూ గ్రామీణ ప్రజలకు వడదెబ్బ రాకుండా ప్రజలను రక్షించిన వారు వీరికి చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు భారత్ నిర్మాణం వాలంటరీ వేముల మార్కండేయులు అభినందనలు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. సొంత



లాభం కొంత మానుకొని పొరుగు వారికి తోడ్పడబోయే అని వీరేశం లింగం పంతులు అన్నట్టు కొంతమంది తమ వంతు బాధ్యతగా కొంత సమాజానికి ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం ఎంతో ఆదర్శంగా ఉంటాయని మార్కండేయులు అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడానికి స్వచ్ఛంద సంస్థలు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## మక్కల డబ్బులు రైతుల అకౌంట్లో వెంటనే జమ చేయాలి

- రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు సంపతి ఉదయకుమార్

ప్రజా దివాస్



రైతుల మక్కలు కాంట పూర్తి అయి రెండు నెలలు గడుస్తున్న మక్కలు డబ్బులు రైతుల ఖాతాలోకి వేస్తే లేరని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే రైతుల అకౌంట్లోకి డబ్బులు జమ చేసి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు సంపతి ఉదయకుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారులుని కోరారు. రోని కార్తి వచ్చింది కాబట్టి రైతులకు పెట్టుబడి లేక విత్తనాలు కొనుక్కొద్దామంటే డబ్బులు లేక అవస్థ పడుతున్నారు. వెంటనే స్పందించి మక్కలు డబ్బులు వేయాలని రైతులు కోరుతున్నారు. రైతుకు ఎకరానికి 26 క్వింటాళ్లు అయితే తక్కువ అవుతుంది కాబట్టి 40 క్వింటాలకు పెంచాలని రైతులు కోరుతున్నారు.

## ధాన్యం కొనుగోళ్లు, తరలింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- అపరెల్ పార్క్, గోదాముల్లో ధాన్యానికి అనుగుణంగా హమాలీల సంఖ్యను పెంచాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష

ప్రజా దివాస్

జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు, తరలింపుపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లు, అన్ లోడింగ్, వాహనాలు, ఇతర అంశాలపై పౌర సరఫరాల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, సహకార శాఖ, మెప్మా, రవాణా



శాఖ, వ్యవసాయ శాఖ, తదితర శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి గురువారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, హమాలీల సంఖ్య, గన్ని సంచులు, ఇప్పటివరకు ఎన్ని కొనుగోలు కేంద్రాలు మూసి వేశారు.. తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అపరెల్ పార్క్, గోదాముల్లో ధాన్యానికి అనుగుణంగా హమాలీల సంఖ్యను పెంచాలని సూచించారు. కొనుగోళ్ల ప్రక్రియలో వేగం పెంచాలని ఆదేశించారు. కొనుగోళ్లు తుది దశకు చేరిన కేంద్రాల నుంచి హమాలీలు, వాహనాలను ఇతర కేంద్రాలకు తరలించాలని సూచించారు. ధాన్యానికి అనుగుణంగా ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చాలని ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు, తరలింపు, అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతంగా చేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

## అత్యాచారం కేసులో సీఐ చిన్న మల్లయ్య డిస్మిస్!పోలీసు-శాఖ కీలక నిర్ణయం.

ప్రజా దివాస్



హైకోర్టు, సుప్రీంకోర్టులో షాక్.. సీఐ చిన్న మల్లయ్యకు బెయిల్ నిరాకరణ! పోలీస్ ఉద్యోగానికి గుడ్‌బై! సీఐ చిన్న మల్లయ్యపై కఠిన చర్య. కేసు నమోదైనప్పటి నుంచి పరారీలో సీఐచిన్న మల్లయ్య..ఎక్కడున్నాడు

అత్యాచారం కేసులో నిందితుడైన సీఐ చిన్న మల్లయ్యను పోలీసుశాఖ శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించింది.ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి డిస్మిసల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏప్రిల్ 29న ఓ మహిళ ఫిర్యాదు చేయడంతో వినుకొండలో అత్యాచారం కేసు నమోదు అయ్యింది.కేసు నమోదు తర్వాత నుంచి సీఐ చిన్న మల్లయ్య అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు.ముందస్తు బెయిల్ కోసం చేసిన ప్రయత్నాలు హైకోర్టు, సుప్రీంకోర్టులో విఫలమయ్యాయి.

## తెలంగాణ కు జాతీయ రహదారులు నాలుగు లైన్ల విస్తరణకు మంజూరు

- తెలంగాణా అభివృద్ధికి భారీ కనుక 1090 కోలో మీటర్ల జాతీయ రహదారులు
- ప్రధానమంత్రి మోడీ, నితిన్ గాడ్కరి,ధర్మపురి అర్వింద్ కి పాలాభిషేకం చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,బిజెపి నాయకులు

ప్రజా దివాస్

రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ అనూప్ రావు ఆదేశాలతో కోరుట్ల బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ, నితిన్ గాడ్కరి ధర్మపురి అర్వింద్ చిత్ర పాటలకు పాలాభిషేకం భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ ఉత్తర తెలంగాణకు జాతీయ రహదారులు నాలుగు లైన్ల విస్తరణకు 7597 కోట్లు మంజూరు చేసిన సందర్భంగా వారికి కోరుట్ల పట్టణ శాఖ వారి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నిజాంబాద్ నుండి జగిత్యాల వరకు మన పార్లమెంటు 4 లైన్ల రోడ్డు విస్తరణకు సహకరించిన అలాగే మరెన్నో అభివృద్ధి పనులకు సహకరిస్తున్న ధర్మపురి అరవింద్ కి కృతజ్ఞతలు తెలియజేశారు అభివృద్ధి అంటే మోదీ మోదీ అంటే ధర్మపురి అరవింద్ అని కొనియాడరు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శిలు చెట్లపల్లి సాగర్, ఎర్ర రాజేందర్ మ్యాకల గణేష్, జిల్లా నాయకులు సుదవిన్, మహేష్ , గిన్నెల శ్రీకాంత్ ,తులసి కృష్ణ, మైదం సత్యనారాయణ, ఉప్పులోటి



రాఘవులు,చెట్ పెల్లి ఓం ప్రకాష్,తాళ్లపల్లి శ్రీనివాస్, దమ్మ సంతోష్, ఎల్లల నారాయణరెడ్డి, మామిడి మల్లేష్ రెడ్డి, వల్లజి నగేష్, చిట్యాల రాజేందర్, దామ శ్రవణ్, నారవేణి విజయ్, గుంటుక నాగరాజ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేర్యాల పట్టణ ప్రగతి -పట్టణ ప్రణాళిక.




ప్రజా దివాస్

చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో ఒకటో వార్డు, రెండో వార్డు, ఐదో వార్డులో ,పట్టణ ప్రగ తి- పట్టణ ప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శానిటేషన్ చేయించడం జరిగింది. వార్డులలో వార్డు కౌన్సిలర్లు ప్రజలు నాయకులు పాల్గొన్నారు. రోజుకు మూడు వార్డులలో శానిటేషన్ కార్యక్రమాలు ఉంటాయి .రాబోవు వర్షాకాలాని దృష్టిలో పెట్టుకొని, మోరీలు, రోడ్లు ట్యాంకులు, కడిగించడం ఇతర పారిశుద్ధ్య కార్యక్రమాలను చేయుచున్నాము .ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ నాగేందర్, మేనేజర్ ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ, మహేజియా సుల్తానా, మునిసిపాలిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


## ఆక్టింగ్ అండ్ డాన్స్ సమ్మర్ సమ్మర్ క్యాంపు ముగింపు




- విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసిన సర్పంచ్ లు. సొల్లు అజయ్ వర్మ చింతల ఉమారాణి అనిల్

ప్రజా దివాస్

గన్నేరువరం మండలం లోని గుండ్లపల్లి ఎక్సరోడ్ గ్రామం లోని వేసవి సెలవుల సందర్భంగా మాస్క్ ఆక్టింగ్ ఇన్స్టిట్యూట్ మరియు డిస్క్ డాన్స్ అకాడమీ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో నెల రోజులపాటు నిర్వహించిన చిల్డ్రన్స్ ఆక్టింగ్ అండ్ డాన్స్ శిక్షణ ముగింపు సందర్భంగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసిన సర్పంచ్ చింతల ఉమారాణి అనిల్ మరియు కొండాపూర్ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ అనంతరం వారు మాట్లాడుతూ పిల్లలను కళారంగం లో ప్రోత్సాహించాలన్నారు.శిక్షణ ఇచ్చిన ఆక్టింగ్ కోచ్ అనసూరి భూనాథ చారిని, డాన్స్ మాస్టర్ తూమోజు శ్రీనివాస్ లను అభినందించారు.. ఈ కార్యక్రమం లో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.




# విడుదలకు ముందే పెద్ది రికార్డులు
## వన్ మిలియన్ క్లబ్‌లో చేరిక

భారీ అంచనాలతో రానున్న 'పెద్ది' విడుదలకు ముందే రికార్డులు నెలకొల్పుతోంది. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా జూన్ 4న ప్రేక్షకుల ముందుకురానుంది. ఓవర్సీస్‌లో ఒకరోజు ముందుగానే జూన్ 3న విడుదల కానుంది. అక్కడ ప్రీ బుకింగ్స్ ఓపెన్ కాగా టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. దీంతో ఈ చిత్రం రిలీజ్‌కు ముందే వన్ మిలియన్ క్లబ్‌లోకి చేరింది. నార్త్ అమెరికాలో వన్ మిలియన్ డాలర్ల గ్రాస్ మార్క్‌ను చేరుకుని రికార్డు సృష్టించింది. 'ఆర్ఆర్ఆర్' తర్వాత ప్రీమియర్స్ లోనే చరణ్‌కు ఇదే వన్ మిలియన్ మార్క్ సినిమాగా తెలుస్తోంది. మరోవైపు చిత్రబృందం ప్రచార జోరు పెంచింది. తాజాగా బుచ్చిబాబు ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. చరణ్ ఎంతో కష్టపడ్డారని అన్నారు. పెద్ది అందరి గుండెల్లో ఎప్పటికీ ఉండిపోతాడని చెప్పారు. అందుకు కారణం రామ్‌చరణ్ ఆ పాత్రలో ఒదిగిపోయిన విధానమేనన్నారు. కుస్తీ సన్నివేశాల్లో దెబ్బలు తగిలినా లెక్క చేయకుండా నటించారని ప్రశంసించారు. కంటికి గాయం అయినప్పుడు చిరంజీవి ఏమంటారో అని తనకు భయమేసిందని చెప్పారు. చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించిన ఈ సినిమాలో జగపతి బాబు, శివరాజ్‌కుమార్ కీలకపాత్రలు పోషించారు.




# ఇరుమడి తాజా గ్లింప్స్ విడుదల

మాస్ మహారాజా రవితేజ, డైరెక్టర్ శివ నిర్వాణ కాంబినేషన్‌లో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న చిత్రం 'ఇరుముడి'. ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ గ్లింప్స్ వీడియో 'ది హార్ట్ ఆఫ్ ఇరుముడి'ని చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ గ్లింప్స్ చూస్తుంటే.. తండ్రీకూతుళ్ల మధ్య ఉండే బలమైన ఎమోషనల్ బాండింగ్ చుట్టూ కథ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. తాగుడికి బానిసైన తండ్రి ఆ వ్యసనానికి దూరమవ్వడం కోసం అయ్యప్ప మాలా వేసిన అనంతరం జరిగిన సంఘటనలు ఏంటి అనేది ఈ సినిమా కథ. అయ్యప్ప స్వామి భక్తి, అయ్యప్ప మాల నేపథ్యంతో పాటు హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లు, ఆధ్యాత్మికత, ఫ్యామిలీ ఎమోషన్స్ సమానంగా ఉండేలా రవితేజను ఒక సరికొత్త రిఫ్రెషింగ్ అవతార్‌లో చూపించబోతున్నాడు శివ నిర్వాణ. ఈ చిత్రంలో ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రవితేజ కుమార్తెగా బేబీ నక్షత్ర, ఇతర కీలక పాత్రల్లో సాయికుమార్, అజయ్ ఘోష్, రమేష్ ఇందిరా, స్వాసిక నటిస్తున్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రానికి విష్ణు శర్మ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం చివరి దశ షూటింగ్‌తో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా వేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని జులై లేదా ఆగస్టు 2026లో భారీ స్థాయిలో విడుదల చేయడానికి చిత్రబృందం ప్లాన్ చేస్తోంది.

# డాన్ -3 వివాదానికి తాత్కాలిక తెర
## రణ్‌వీర్ లీగల్ నోటీసులు..నిషేధం ఎత్తివేసిన నిర్మాణ సంస్థ

బాలీవుడ్‌లో చర్చనీయాంశమైన 'డాన్ 3' వివాదం రోజురోజుకూ ముదురుతోంది. తాజాగా ఈ వివాదం కోర్టు మెట్లెక్కింది. తనపై నిషేధం విధించిన ఎఫ్‌డబ్ల్యూఐసీఈ సంస్థకు మంగళవారం రణ్‌వీర్ లీగల్ నోటీసులు పంపారు. మరోవైపు తమకు నోటీసులు అందినట్లు ఎఫ్‌డబ్ల్యూఐసీఈ చీఫ్ అడ్వైజర్, ఫిల్మ్‌మేకర్ అశోక్ పండిట్ ధ్రువీకరించారు. బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత ఫర్హాన్ అక్తర్ తెరకెక్కించాలనుకున్న 'డాన్ 3' సినిమా నుంచి రణ్‌వీర్ మధ్యలో వైదొలిగారు. ఈ క్రమంలో.. రణ్‌వీర్ చర్చలకు సహకరించలేదని, నిర్మాతలు నష్టపోయిన రూ.45 కోట్ల ప్రీ ప్రొడక్షన్ నష్టపరిహారం విషయంలో నిర్మాణ సంస్థతో ఉన్న వివాదాన్ని పరిష్కరించుకునే వరకూ ఆయనతో కలిసి పని చేయవద్దని ఆదేశిస్తూ ఎఫ్‌డబ్ల్యూఐసీఈ ప్రకటన జారీ చేసిన విషయం తెలిసిందే. దీనిపై నటుడి టీమ్ స్పందిస్తూ.. ఆయనకు వృత్తిపై అపారమైన గౌరవం ఉందని తెలిపింది. సినిమా హిట్ కావాలని కోరుకుంటారని అందుకే ఈ వివాదంపై మౌనంగా ఉంటున్నారని వెల్లడించింది. ఈక్రమంలో బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్‌కు పెద్ద ఉపశమనం లభించింది. ఆయనపై విధించిన నాన్-కోఆపరేషన్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయీస్ బుధవారం ప్రకటించింది. ఫర్హాన్ అక్తర్ సినిమా 'డాన్ 3' నుండి రణవీర్ తప్పుకోవడంతో ఈ వివాదం మొదలైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రణవీర్ సింగ్ సదరు సంస్థకు లీగల్ నోటీసు పంపిన కొద్ది గంటల్లోనే ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం.ఇండియన్ మోషన్ పిక్చర్ ప్రొడ్యూసర్స్



అసోసియేషన్ , ప్రొడ్యూసర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా, మరియు సినీ / టీవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ లు ఈ గొడవలో జోక్యం చేసుకుని సర్దిచెప్పడంతో సమస్య సర్దుమణిగినట్లు తెలుస్తుంది. ఈ విషయంపై ప్రెసిడెంట్ బి.ఎన్. తివారీ మాట్లాడుతూ.. సినీ అసోసియేషన్ల అభ్యర్థన మేరకు రణవీర్ సింగ్‌పై ఉన్న నాన్-కోఆపరేషన్ ఆదేశాలను వెంటనే రద్దు చేస్తున్నాం. నిర్మాతలు, దర్శకులు లేదా నటులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అందరం కలిసి కూర్చుని మాట్లాడుకుంటాం. ఈ గొడవలో ఎవరూ గెలవలేదు, ఎవరూ ఓడిపోలేదు. రణవీర్ పంపిన నోటీసుకు మా లీగల్ టీమ్ సమాధానం ఇస్తుంది అని చెప్పారు.



# వెంకీ కోసం మరో స్క్రిప్ట్!

కథానాయకుడు వెంకటేశ్ ప్రస్తుతం త్రివిక్రమ్ దర్శకత్వంలో 'ఆదర్శ కుటుంబం: హౌస్ నెం 47'ను పూర్తి చేసే పనిలో ఉన్నారు. మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలో కల్యాణ్‌రామ్‌తో కలిసి చేయనున్న మల్టీస్టారర్ సినిమాకి సంబంధించిన పూర్వ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇది జులై లేదా ఆగస్టులో పట్టాలెక్కనున్నట్లు తెలుస్తోంది. అయితే ఇవింకా పూర్తి కాకముందే తన తదుపరి చిత్రానికి సంబంధించి ఆసక్తికర చర్చ జరుగుతోంది. వెంకీ కోసం 'బింబిసార' ఫేమ్ వశిష్ఠ ఓ కథని సిద్ధం చేసే పనిలో ఉన్నట్లు తెలిసింది. ఇప్పటికే దీనిపై నిర్మాత సురేశ్‌బాబుతో ఓ దశ చర్చలు జరిగినట్లు సమాచారం. పూర్తి స్క్రిప్ట్ సిద్ధమయ్యాక వెంకటేశ్‌కి వినిపించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాతే దీనిపై తుది నిర్ణయం వెలువడే అవకాశముంది. ఇక ప్రస్తుతం చిరంజీవితో వశిష్ఠ తెరకెక్కించిన 'విశ్వంభర' నిర్మాణానంతర పనుల్లో ఉంది. ఇది ఈ ఏడాదే తెరపైకి వచ్చే అవకాశముంది.

# సిఎం విజయ్‌తో ఖుష్బూ సుందర్ కుటుంబం భేటీ
## - కుమార్తె అవంతిక పెళ్లికి ఆహ్వానం అందచేత



ప్రముఖ నటి, బీజేపీ నాయకురాలు ఖుష్బూ సుందర్, ఆమె భర్త, ప్రముఖ సినీ దర్శకుడు సుందర్ సి. తమ కుమార్తె అవంతిక వివాహ వేడుకకు తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను వ్యక్తిగతంగా కలిసి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి విజయ్ నివాసానికి వెళ్లిన ఖుష్బూ దంపతులు, తమ కుమార్తె అవంతిక, కాబోయే అల్లుడు శ్రవణ్ శ్రీనివాసన్ ల వివాహ పత్రికను ఆయనకు అందజేసి ఆశీస్సులు కోరారు.

ఈ ప్రత్యేక కలయికకు సంబంధించిన వివరాలను, ఫోటోలను ఖుష్బూ సుందర్ తన సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఈ రోజు తమ కుటుంబానికి ఎంతో ప్రత్యేకమైనది అని పేర్కొన్న ఖుష్బూ.. ముఖ్యమంత్రి విజయ్‌ను తన ప్రియమైన సోదరుడిగా అభివర్ణించింది. విజయ్‌ను చూడటం ఎల్లప్పుడూ ఉంటుందని. తమ పిల్లలు కూడా విజయ్‌ను చూసి ఎంతో ఆనందించారని, ఆయన ఎంత బిజీ షెడ్యూల్‌లో ఉన్నప్పటికీ ఎప్పటిలాగే ఎంతో ఆప్యాయతతో, చిరునవ్వుతో తమను స్వాగతించారని ఆమె రాసుకొచ్చింది. ఈ సందర్భంగా తమకు ఎంతో విలువైన సమయాన్ని కేటాయించి, ప్రేమను, ఆశీస్సులను అందించినం దుకు ముఖ్యమంత్రి విజయ్‌కు ఖుష్బూ తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో సినీ రంగంలో కలిసి ప్రయాణించిన వీరిద్దరి మధ్య ఉన్న ఆత్మీయ బంధం, విజయ్ ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పటికీ అలాగే కొనసాగడం అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఖుష్బూ కుటుంబం విజయ్‌తో దిగిన ఈ ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.

# వార్తల్లో నిలవని వారి కథ

'వాళ్లు ఎప్పుడూ వార్తల్లో నిలవలేదు.. ఈ రోజు వారే ఓ కథగా మారబోతున్నారం'టూ తన రాబోయే కొత్త చిత్రం 'భారత భాగ్య విధాత' ప్రపంచాన్ని పరిచయం చేసింది బాలీవుడ్ కథానాయిక కంగన. ఆమె ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న ఈ సినిమాకి మనోజ్ తపాడియా దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని కంగన, శైలేష్ ఆర్.సింగ్ తదితరులతో కలిసి సంయుక్తంగా నిర్మించారు. ఈ నెల 12న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా తాజాగా సామాజిక మాధ్యమాల్లో అధికారిక ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఇందులో అనారోగ్యంతో బాధపడుతున్న పేషెంట్‌లకు ధైర్యం చెబుతూ, ఎప్పుడూ తమ కబుర్లతో నవ్విస్తూ ఉండే ఆసుపత్రి సిబ్బందిని ఒక్కసారిగా ఉలిక్కిపాటుకి గురి చేస్తుంది ఉగ్రదాడి. ఈ నేపథ్యంలో 'ప్రేమ, కరుణతో మానవత్వం చాటుతూనే.. ఊపిరి ఉన్న ప్రతి ఒక్కరినీ కాపాడాలి. మనం ముఖ్యం కాదు.. మనం చేసే పనే ముఖ్యం' అనే నినాదంతో ఉగ్రవాదుల నుంచి తప్పించుకుంటూ.. సిబ్బంది చేసే వీరోచిత ప్రయత్నాలతో ఆద్యంతం ఆసక్తిని రేకెత్తించేలా ఉందీ ట్రైలర్. నిజజీవిత సంఘటనల ఆధారంగా ఈ సినిమాని తెరకెక్కించినట్లు చిత్రవర్గాలు తెలిపాయి. ఈ సినిమాలో ఓ నర్సు పాత్రలో కనిపించనుంది కంగన.

# వ్యక్తిగత విషయాలపై రూమర్స్..
## పరోక్షంగా స్పందించిన త్రిష

తమిళనాడు సీఎం, కోలీవుడ్ స్టార్ హీరో విజయ్‌తో నటి త్రిష రిలేషన్‌లో ఉన్నారంటూ వస్తోన్న వార్తలు కొన్ని రోజులుగా సినీ, రాజకీయ రంగాల్లో హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. సాధారణంగా తన వ్యక్తిగత విషయాలపై వచ్చే ఇలాంటి వార్తలపై స్పందించని త్రిష పరోక్షంగా స్పందించారు. తన పెంపుడు కుక్క ఫొటోను షేర్ చేసిన ఆమె.. దానికి ఆసక్తికరమైన క్యాప్షన్ పెట్టారు. 'నా వ్యక్తిగత విషయాల్లో తలదూర్చుడానికి దీన్ని మాత్రమే అనుమతిస్తాను' అని రాసుకొచ్చారు. నేరుగా ఎవరి పేరు ప్రస్తావించకపోయినప్పటికీ.. తనపై రూమర్స్ క్రియేట్ చేస్తోన్న వారిని ఉద్దేశించే ఆమె ఈ పోస్ట్ పెట్టారని ఫ్యాన్స్ భావిస్తున్నారు.ఇక మే నెల ప్రారంభంలో పెట్టినట్లు నెలాఖరులోనూ త్రిష పోస్ట్ పెట్టారు. ఈ నెల మొదట్లో.. 'నాకు ఇష్టమైన మంత్ వచ్చేసింది' అని పెట్టిన ఆమె.. తాజాగా 'ఈ ఏడాది మే నెలను తలచుకున్నప్పుడల్లా నా ముఖంపై చిరునవ్వు వస్తూనే ఉంటుంది' అని కొన్ని ఫొటోలు షేర్ చేశారు. దీనికి 'మ్యాజికల్ మే..' అని క్యాప్షన్ పెట్టారు. ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఈ నెలలోనే త్రిష పుట్టినరోజు ఉండడం, అదే రోజు తన స్నేహితుడు విజయ్ తమిళనాడు ఎన్నికల్లో ఘన విజయం సొంతం చేసుకోవడంతో ఆమె పేరు సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అయింది. దానితో పాటు ఆమె నటించిన 'కరుప్పు' హిట్‌గా నిలిచి రూ.348 కోట్లకు పైగా వసూళ్లు చేసింది.

